UNIVERSAL LIBRARY
OU_204982
UNIVERSAL LIBRARY

రాజేశ్వరి ప్రచురణం

# పి మ వీ ఫి

౧౯౪౭

రచయిత:

శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావుగారు

సర్వస్వామ్యములు
ప్రకాశకునివి

శ్రీ వ్యయనామ సంవత్సర
మాఘ శుద్ధ

శ్రీ రాజేశ్వరీ ముద్రానిలయము
రాజమహేంద్రవరము

# పిసువీథి

[illegible]

(ఖండకావ్యముల సంపుటి)

1947

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

గ్రంథప్రకాశకులు : : రాజమహేంద్రవరము

# వినతి

ఆధునిక ఖండకావ్య సందోహము సహృదయులకు ఆమోదము కలిగిస్తుందనే తాత్పర్యంతో 'వినువీథి' రచయితలకు కృతజ్ఞతాపూర్వక వందనాలు అందచేస్తు కావ్యంలోని అనేక చందాలు పరిశీలిస్తే గ్రహించవలసిందని మనవి చేస్తున్నాము.

ఇటువంటి కావ్యావళినే ముద్రించి విరళంగా ప్రకటించి ఆంధ్రావనికి మోదము కలుగచేయాలని మా సంకల్పం. మా సంకల్పానికి బలం పాఠకలోకం. ఈ రచనాతిలకము మా జనని, స్వర్గలోకవాసిని శ్రీకాళహస్తి పాపాయమ్మగారికి కవికుమారులు అంకితం చేసినారు. కవిగారికి మా వినతి,

ప్రకాశకులు

రాజమహేంద్రవరం

# మనవి మాటలు

వినోద ప్రాధాన్యంగా రచన సాగించిన నాకలా ప్రథమ ప్రయత్నఫలితంగా రసికాంధ్ర లోకానికి సమర్పించిన కావ్య కుసుమమే యీ వినువీధి!

కావ్యనిర్మాణానికీ కళాశిల్పానికీ యీ పుస్తకం యెంత ప్రాధాన్యాన్ని కల్పించుకొన్నదనే ప్రశ్నా తత్సమాధానం ఆంధ్ర పాఠకలోకానిదే!

రచనావిధానంలో అమూల్యసహకారం చూపించిన మిత్రులు చాలామంది వున్నారు. వారందరికీ వ్యక్తిగతంగా అభినందనాలను సమర్పించలేనందుకు నా క్షమార్పణ. యీ సమయంలో వారిని స్మరించి కృతజ్ఞత చూపించుకుంటున్నాను

పుస్తకాన్ని సర్వాంగసుందరంగా ముద్రించిన శ్రీ కాళహస్తి తమ్మారావు అండ్ సన్సువారి సారస్వతసేవ తెలుగుదేశానికి తెలియనిది కాదు. వారికి నా శుభాకాంక్షలు

ఇట్లు,

మీ విశ్వేశ్వరరావు

రచయిత

# తారలు

మాతృపూజ

ఆకలిమంటలు

శాంతిదూత

ప్రత్యాగమనము

హాంసీక్షేత్రము

స్త్రీ సావు

కడసారి

సమ్మెడ

త్యాగరాజు

టక్కరి

అగ్ని

సంవేదనము

సాంధు

పిలుపు

ఆంధ్ర కవితాకుమారి

గృహలక్ష్మి

ప్రతీతి

యుగ్మభూతము

కోకిల

వీరమాత

నేడు

శ్రావణము

ఆగమ్రుడు

సుషమ

ఆంధ్ర భారతి

మాళవ్యాజీ

గౌతమి

# స్మృతి

జనియించినది పూర్వజన్మ పుణ్యంబుగా
వనితలమిన్నయై భరతభూమి
మురిపించినది మొంట్లో ముద్దులబిడ్డగా
మహితుడౌ పాపయ్య మందిరాన
సాగించినది మహాసాధ్వీలలామయై
'కాళహస్తి' గ్రహాన కాపురంబు
కనిపెంచినది కన్న కన్యాసుతులైనట్టి
నేనెన్నకన్ గన్న ప్రియసుతాళి

పాపయమ్మ యనగ పరువును గడించె
తమ్మయార్యకీమె ధర్మపత్ని
ఆ సుమంగళికిక యాత్మ శాంతించఁగా
వేడ్క నిచ్చెద 'వినువీథి' కృతిని!



కీ॥ శే॥

కాళహస్తి పాపయమ్మగారు

# మాతృపూజ

మౌర్యనృపాలుర వీర్యశౌర్యాలకుఁ
శ్రద్ధగా గర్వించు ముద్దరాలు!
తెలుఁగురాజులకీర్తి తలుచుకొన్నప్పుడు
కడుముదం బందెడి కన్నతల్లి!

బుద్ధదేవుని పుణ్యబోధనల న్విని
మురుపు జూపించెడి పూర్వచరిత
ఆ శివాజీ సల్పు నాహవోద్దండత
కచ్చెఱువందెడి యార్యవినుత.

శూరవరులను గన్నదీ వీరవనిత
రత్నగర్భ యనంగను రాణకెక్కె
కాలపురుషుని గారడీ ఘనతకతన
వట్టినిరుపేదయైన దీ భరతమాత!

పెంచుకొన్నది కెంత ప్రేమాతిశయరీతి
విజయలక్ష్మిని దెచ్చు వీరవరుల
చూచుకొన్నది తనశోభను దిద్దిన
కవికుమార రచిత కావ్యవితతి

దాచుకొన్నది వెన్నొ తన ఖజానాలోన
ధనధాన్యములను రత్నాలసరుల
నింపుకొన్నది మది నిస్తులానందంబు
గాయకు కన్నని కంఠమునకు

విశ్వవిఖ్యాతచరిత యగా వీరమాత
మహిత గుణజాత బహుళసంపత్సమేత
పెంచి పెద్దగ జేసి దీవించె నన్ను
చెప్పకొందును నా జాతి గొప్పదనము

సత్యాగ్రహంబును స్థాపించు మా గాంధి
బోసినోటిని జూచి మురియు నెప్పుడు
పండిత జవహరు వాక్యాలధాటికి
నమితమోదంబంది యలరు నెప్పుడు
రాజేంద్ర బాబు విరాజిత సేవకు
ముదమందుచుండు నెమ్మదిని నెప్పుడు
సమతాభిమానియై స్వార్థమరయని మా
బోసునుగాంచి యుప్పొంగు నెప్పుడు

హిందుముస్లిము సఖ్యత యేర్పడంగ
జూచుభాగ్యమే లేదని స్రుక్కు నెప్పుడు !
దాస్యబంధాలతోడ విరాకునందు
భరత జనయిత్రి ! సర్వసంపదలధాత్రి !

# ఆకలిమంట

చినిఁగిన పాతదుస్తులను సిగ్గునువిడి ధరించినాడు, ఆ
తని గరమంటుచున్న దొక తాతలనాటిది పాతగిన్నె-యే
మఁటమెక్క, వాని దీనతకు నాదరభావము గానరాదు, జీ
వనము విలాకులో మునిఁగె, వానినరించె క్షుధార్తి ప్రేమతో!

వట్టి యెముకలగూటిలో పుట్టుచుండె
మధురమంజుల గీతాల విధమదంత!
ఓర్పుకోలేని బాధతో నుర్విలోన
ప్రేమ సంపదంగ వెడలెనా బిచ్చగాఁడు.

ఆతని గీతికారవము లద్భుతభావ సముద్భవమ్ములై
ప్రీతినిగూర్చె నెల్లరకు, బిచ్చము వేయుట మానుచింకెవో
గూతలఁగూయ జొచ్చిరఁట గొంతెతనాన బ్రజాళి-వానికే
కీతి లభించునన్నయుక, రిక్తఁగ నేగతిసల్పు భూమిపై!

వీధికుక్కలు మొఱుఁగుచు వెంటవచ్చు
నడుమ కాళ్ళాడనయ్యె ననాథుఁడతఁడు
బ్రతుకు తెఱవిఁక వానికి భారమయ్యె
నిలిచియున్నాఁడు మృత్యువు నీడలందు!

అతని మానసవ్యథల నారయు వాఁడొకఁడైన లేఁడు ! యే
మోతలపోసి వానినొక మోఁటకురీతిఁ దలంచు చెన్నియో
రీతుల దూరినాఁడు, విపరీత పరిస్థితి బిచ్చగానికై
కోతలఁగూర్చె నీఁడలును గూరిమిగోరెను నేలగూల్పఁగన్.

నిలువఁగ నీడ లేదతని నిర్మలభావము మాయమయ్యెనా-
కలవరపాట్లు నెయ్యముఁ గాంచెను భిక్షుకు—నాశలన్నినో
గలుఁగవు, మండుటెండలకు గాలికి వానకు రక్ష లేకయే
నిలుచు వృథాగదా బ్రతుకు నీరజగర్భుని సృష్టిలోపలన్.

పత్రికలలోన విఖ్యాతి వఱలుగాని
దానధర్మాల మాటలే దఱికిరావు !
కడుపుమంటను చల్లార్చు ఘనులు లేరు
మాయదారుల మయమురా మాయజగతి !

జానెఁడుపొట్ట నింపికొన చింతలఁ గోఁబడి మూల్గుచుండె, నీ
మానవజాతిలోన నిఁక మచ్చునకైన యుదారభావమే
గానఁగరాదటంచుఁ గడుగాసిలె నాతఁడు బెక్కుమార్లు—నా
మానసమెల్ల చిల్లువడె మాయప్రపంచపురీతి చూడఁగన్.

బలికి దానంబునేర్పిన భాగ్యభూమి !
దానకర్ణునిఁ బెంచిన ధర్మభూమి !
పరమపావనమైనదీ భరతభూమి
పెంచుకొనుచుండె నయ్యయో ! బిచ్చగాండ్ర !

# శాంతి దూత

విశ్వభారతి నీకు దీవెనల నిడఁగ
విజయలక్ష్మియె కపురంపు వెలుఁగుఁ జూప
మా సరోజిని పాడంగ మంగళంబు
గాంధి – నవయుగ సంధి – దీర్ఘాయువగుత !

చెఱసాల నేలకు జీవిత సౌఖ్యమ్ము
ధారవోసినయట్టి త్యాగమూర్తి
భారతజాతీయ భాగ్యాభిలాషియై
ఉపవాసములఁ జేయు నుత్తముండు
జాతిభేదము లేక సమతాభిమానియై
ప్రఖ్యాతి గొన్నట్టి పండితుండు
ప్రేమస్వభావపుఁ బెత్తనదారుఁడై
తులలేని కీర్తిలోఁ గులుకుసామి

భారతావని కేఁగు భాగ్యరాశి
మకుట మొక్కటి లేనట్టి మనుజవిభుఁడు
కనఁ డిఁ కేనాటికైనను గర్వసరణి
ఆర్యసన్నుతినందు మహాత్మగాంధి!

ఈ బక్కపేగులింకే యాశయాలకు
నెలవులై యున్నవో తలపలేను
ఈ ముదుసలి దేహ మెన్ని కష్టాలలో
మునిగెనో రవ్వంత గనంగలేను
ఈ ముసిముసినవ్వు లెన్ని దేశాలలో
ఘనత నార్జించెనో కాంచలేను
ఈ కార్యదీక్షకు నెట్టిమహాత్ములు
చెలిమి వాంఛించిరో తెలియలేను

సత్యసంశోధి - రాట్నంపు నేస్తకాడు
కదురుసఖ్యాన బ్రహ్మపదంబు గాంచుఘనుడు
భరత జనయిత్రి కనకగర్భాన బుట్టి
జన్మసార్థక మొనరించె శాంతిమూర్తి !

ఖడ్గశస్త్రాల ఘనతను చాటుచు
మాలు నడక నేర్పు సాలివాడు
హింసాపథంబును హితవుగా గననట్టి
బుద్ధదేవునివంటి పూజ్యుడితడు
హరిజనవీరుల ననురాగ మొలుకంగ
గుక్కులకంపిన జాలిగుండెవాడు
హాలిక దుస్థితి కనుకంప వహియించి
ప్రియభాషణముసల్పు ప్రేమమయుడు

మాటలాడిన రతనాలు మూటగట్టు
బోసినోటను దఱచినాఁ బూసరాలు
నతని వాక్యాల వర్షించు నమృతధార
దిట్ట యీ గాంధి! కోమటా! దేవుఁడతఁడు!

యువకర క్తంబును సుప్తాంగఁజేసెని
రాజకీయము నేర్పు రాచబిడ్డ
సత్యప్రవర్తన జనదాసుండఁగ
దీక్ష వహించిన దివ్యమూర్తి
యుద్ధపైశాచిక హుంకారములకెల్ల
శాంతిమంత్రము జెప్పు శాస్త్రవేత్త
ఆడంబరము లేని ఆదర్శపురుషుండై
ప్రజల మెప్పులఁగొన్న భాగ్యశాలి

వింతయేకద చూడఁగా బిలకసామి
యెచట దాచినాఁడో కాని యింత ప్రతిభ
నెల్లదేశాలు నెలుఁగెత్తి యతని బొగడ
నూటగట్టెను యశము నీ ముసలితాత!

# ప్రావృట్కాలము

సెలయేరు జలమును జేర్చ్వాఁడ నటంచుఁ
గూనరాగాలతోఁ గులుకుచుండ
కొనయూపిరిన్ దాల్చి గోడొందు ప్రాణములు
వచ్చుచున్నావంచుఁ బ్రమదమంద
నీలిమబ్బులు నీదు నెయ్యమ్ము నాశించి
వింతగా నింగిపై గంతులిడఁగ
పిల్లగాలులుగూడి ప్రేమమీరఁగ నీకు
నతులితరీతి జోహారు లొసఁగ

విజయఘోషల నురుములు నెడలుచుండ
మెఱయు కెన్నెరకాంతతో మేలుసూడ
రాచఠీవిని ప్రకృతి పరాసరికిని
వర్షకాలమ – వచ్చితే హర్షమొలయ.

పాయని మందు చెంపెలకు బానిసయైన వసుంధరా సతిన్
ఆయువునిచ్చి కాచితివి, హర్షముగూర్చితి వర్షధారతో
సాయము లేక జీర్ణమయి చచ్చినయట్టివి గడ్డిపోచలన్
నీ యభిమానమొందులకొ నిల్వఁగఁ జేసితి నూత్నశోభతో.

అందమునందు మేటినని హాయిగ రాగలసఖ్య మందుచున్
పిందుల స్వీకరించుచును ప్రేమపిపాసిగ చంద్రుఁడుండ నీ
విందుల కష్టసౌఖ్యమును వేటినిగల్పితి - నీలిమబ్బులే
వందురఁ జేసె నాలినిని-పాపముసుద్దిది వర్షకాలమా!

మర్మము లేని జీవనము మాదని సాధనఁజేయునట్టి మా
కార్మిక కర్షకావళినిఁ గాచెడు దాతలు లేనినాఁడు-నీ
ధార్మిక మేడ నేర్చితివో తంత్రవిధాన జలంబులిచ్చితే!
నిర్మలమైన నీ మనసునేర్పదె పాపము నుగ్రభుజ తికిన్.

ఆఁకటిచిచ్చులో వెతలనందు నభాగ్యులు బిచ్చగాండ్రు యే
వాఁకిటికేఁగలేక, బడివానలలోఁబడి దిక్కులేక నీ
పాకకు దాసులై యచటడస్సిరి-కాంచితె వర్షకాలమా!
ఈ కలికాలమందు లభియింపదు ధర్మము మచ్చుకేనియున్.

గాన విశారదుండనని గర్వమునందుచు మన్ను మిన్నులన్
గానక యొక్కపెట్టుగను గంఠమునెత్తుచు బాడుకోయిలన్
యేనసియేటిలో మునిచి తెంతటి ఘోరము వర్షకాలమా
వానలహోరు లెక్కనిఁక వాంఛితమెద్దియు నీకు లేదొకో!

పిడుగుల నేస్తకాండ్రనుచుఁ ప్రేమధనాన్వితులంచు వారితో
తడబడకుండ నేగెదవు, ధాత్రియె వారలదూరుచుండు, నే
యిడుముల నందెదో తెలియదింత యమాయకుఁడైనవానికా
పడతి మెఱుంగుతీగ సమభాగిని యాట విచిత్రమాగదా!

# హంపీ క్షేత్రము

కాలిగజ్జెలు నందియుల్ ఘుల్లుమనఁగ
హంపియందున విహరించె నాంధ్రలక్ష్మి
దానిఫలితమా? ప్రేతాల తాండవమ్ము
ఆంధ్రవీరుల మగతనం బంతరించె—

ఒకనాఁడు కవిరాజు లూరేఁగఁ బెట్టిరి
నాంధ్రభూమికిఁ దెచ్చె హంపి యిద్ది
ఒకనాఁడు దేశాల నోడించి గీర్వాణ
మాంధ్రభూమికి నిచ్చె హంపి యిద్ది
ఒకనాఁడు తెలుఁగుల యుజ్జ్వలశౌర్యాన
నాంధ్రభూమిఁ గులుకు హంపి యిద్ది
ఒకనాఁడు శోభతో సకలసంపదలెన్నొ
ఆంధ్రభూమిన్ బెంచు హంపియిద్ది

ఇంత వైభవోపేతమౌ ప్రాంతమందు
గబ్బిలంబులు వసియించు కాలమిద్ది!
చనిన దానాఁడె తెలుఁగుల స్వర్ణయుగము
పిరికినెత్తురు జేరెనా వీరహృదిని!

క్షేమాతమాతృల తేజవంతంబైన
గగనంపుగాథలు చరిత్రలందె
బాహాబలస్ఫూర్తి పటుశౌర్యమున నాజి
శత్రులం జంపుట చరితలందె
కవితా వినోదులై క్రాలినరాజుల
మురిపెంపు వార్తలు చరితలందె
ఆంధ్రరాష్ట్రవ్యాప్తి యసమాన మనురీతి
సమ్మదం · ంగూట్ల చరితలందె

వినుమను నాగన్యువంశ్యగా విధికల్పించె
పౌరుషంబులు విడనాడు పందలైరి—
కడుపునిండిన సంతసం పడెడి జనుల
కట్టి బాహాబలంబేది? ఆంధ్రభూమి!

కవిసార్వభౌముల కావ్యగానంబులు
కర్ణపేశలమాచు గ్రాలెనెచట
గాయకరతనాల గాన వాహినులెన్నొ
ప్రవహించె నచ్చోట ప్రకృతగతిని
వేదవేదాంగాది విద్యా వినోదమ్ము
ఘోషించె నే పేట గులుకు లొలుక
కత్తిసాములనేర్చి కదుపు పంటగఁ గ్రాలు
వీరాధివీరులు వెలసిరెచట

అట్టి బంగరుగిన్నెయందు పాలుపోయుందు
దీప్తమైనను పెట్టిని దిక్కులేదు
పుట్టుగానిసతా తెల్గుపుత్రులకును
చూపు నీ హంపి ఆంధ్రుల శోభజాడ !

ప్రౌఢ విద్యారణ్య శ్రుతిమూర్తి వాక్కున
పుట్టిన మేటిదా పుణ్యభూమి
రాయల శౌర్యాన రగడ దేరినయట్లు
సద్యశం బందిన స్వర్ణభూమి
తిమ్మన్న కైతలో తీయని ఘట్టాల
నధికమోదంబగు ప్రథితభూమి
పెద్దన్న కవనంపు పెనుతీవి యల్లాడ
ప్రమోదంబునందిన భాగ్యభూమి

ఇకట ! హీనమౌ దారిద్ర్య యానహించె
నన్యమృగముల కారులా ఫలములయ్యె
మచ్చు కొక్కండైన మనుజుండు మసలడిప్పుడు
బూదికలసెను తెల్గు జవాదియెల్ల !

తెలుగు వెలుంగుమాసె, ఘనతేజమె ఆంధ్రులటన్నరోసె, నా
సలలిత కీర్తికాంత మనసార నశించె విదేశవీరులన
విలసనమాంధ్రలక్ష్మి యిట వేసరిపోయె బికారిపోలికన్
కులుకుదనమ్మె యాంధ్రులకు గూడనిదామె నిదేటిచోద్యమో !

హంపి తిలకించి నగవని యాంధ్రుడేని
దాని ఔన్నత్యకళ విన్న దాసుడైన
తెలుఁగు బిడ్డఁడు కాఁడోయి! తెలుఁగులార!
యనుచు గర్జించు పినవీథి నాహవోత్సాహియగుచు

ఎవని కన్నుజ్జనగియెనో యెఱుఁగలేము
మఱచినాము త్రాంగణంబులు మట్టిగలిసె
నాంధ్ర! నీ వెంత నిర్భాగ్యురాలవమ్మ
దాసివైనావు కష్టాల దోసిలొగ్గి.

హంపి శిథిలాల గనుఁడోయి ఆంధ్రులార!
తెనుఁగువీర సగారాలు దిబ్బకేఁగె
నారసింహ కీర్తికయుండు నిపుడు
గూయుచున్నది సరదాగ గుడ్లగూబ!

తెలుఁగువీరు గుడారముల్ వెలయునిచట
గాంత్రమనుచుండె క్రూరమృగాలవెన్నొ
యిఁక లేదోయి ఆంధ్రుఁడా! యింతశోభ
యీగాములాడుర కన్నీటి యేటిలోన!

# తీతువు

ఏటికిఁ దీతువా యఱచె దీనగతి సొమ్ములు బోయినట్లుగాఁ
గాటికి రాఁగదోయి! యని గానము జేసెదు సిగ్గుమాలి, నీ
పాటలు బాడుగాను! భువి పచ్చగనుండినఁ గన్నుకుట్టునా ?
చేటులు తోఁచ మానవులు చింతిల భాగ్యమె నీకుఁ దీతువా!

పిల్లలఁ బెద్దలందఱిని భీతిలఁ జేసెదు నీదుకూఁత లీ
యల్లరిఁ గాంచి వంకటన యబ్బురమందితినోయి వింటివా:
ముల్లులు నీదుమాటలంట, ముప్పులకంతయు బాటలంట, నీ
యిల్లు బజారుపాలయెను; యెందుల కీయపకీర్తి తీతువా!

కాలునిమాఱ తీతు వను కల్లరిమాటలు నింక నేఁడు, నీ
కేలన నోళ్లలో వనుట—యొల్లరు దుమ్మును నెత్తిపోయుటే
శ్రీ లని సంతసింతువె! యిసీ! పశువున్ మఱియాద నెంచవా ?
చాలు! వయస్సు మీఱఁగనె సంతల నమ్మితె జ్ఞానసంపదన్.

కోయిలపాటి దెచ్చికొనఁగోరవె! యాతని పేరు జెప్పఁగా
నీ యఖిలప్రపంచమున నింతటి గాయకుఁ డేఁడియుంచు ని
న్నో యభివందనాల నిడుచుందురు లోకులు లెక్క లేక, నీ
హేయపు జీవితమ్మునకు నీ నగుబాట్లు ఫలంబు తేతువా!

మొన్న వసంతభూమిపతిముంగిటఁ బాటకచేరి జేయఁగాఁ
గన్నుల పండువయ్యెఁ గన, గాయకరత్నము! ముద్దుకోకిలా!
మున్నన మాటఁగట్టితివి, మాదరుకొల్వునఁ బాటకాఁడవై
యున్న ముదావహం బిఁకను నుంతవు లోటులు వేనికేని నీ
వన్న మదీయరాజ్యమున హాస్యమటంచు వసంతుఁడే యనెన్.

# కడసారి

(సిద్ధార్థ చెన్నునితో గౌతముని కడపటిమాటలు)

కాను మఱి రాజపుత్త్రుఁడను, గోపమునూనుచు సుప్రసిద్ధమౌ
ఘనతర శాక్యవంశమున ఘాతకుఁడంచు హసింపకయ్య! నా
మనమ్ము పరోపకారమను మంత్రమునే జపియించుచుండె, సి
తనువు సమర్పణంబయెను ధాత్రికి సౌఖ్యముఁగూర్ప, చెన్నుఁడా!

హాయిగ రాజభోగముల నందుచుఁ గష్టములన్న మాట 'నే
మో!' యన లేను, నేను గనియుంటి జీవుల బాధ, చెన్నుఁడా!
నా యెడఁదన్ విరాగమిఁక నాట్యము సల్పుచునున్నదోయి! యా
హేయపు రాజ్యకాంక్షలకు నిచ్చితినయ్య తిలోదకంబులన్

బ్రతికిన మూఁడునాళ్ళు పలుబాములనందెడి జీవకోటి దు
ర్గతులను గాన కే సకపకాలున నవ్వుచు రాచఠీవితోఁ
గుతుకమునం గదియుండుటకుఁ గోరదు నా మది నమ్ముమయ్య నీ
వితరముగా నటింపఁగ నిదేటివిరాగమటంచు; చెన్నుఁడా!

అయ్యో! నిశీథమందు తన యాలిని బిడ్డను వృద్ధుఁడైన యా
యయ్యను వీడినాఁడనుచు నబ్బురపాటున లోకులెల్లరున్
చయ్యన నిందఁజేసి వినఁజాలనిరీతిని దూరనిమ్ము, నా
కియ్యది మోక్షసాధన మిఁకెందుల కా క్షణికంబులౌ సుఖల్.

నను నెడఁబాయలేక యె, యనారతమున్ దిగులంది గుందు నా
జనకుని గుండెబాధయును, శాంతినెఱుంగక దుఃఖవార్ధిలో
మునుఁగు యశోధరాంబగతి, ముద్దుకుమారుని రోదనధ్వనుల్
మనమున నెంచనట్టి యొక మానవరాక్షసి నందువా! సఖా!

ఏటికి చెన్నుఁడా! నగచె దీగతి; నింత నమాయకుండనా?
కాటికిఁ జేరు దేహమునఁ గాంతులఁ బెంచుట హాస్యమే సుమా!
మాటలవేటికింక ననుమానము మానుము నేను రాజనై
పట్టిని జేగఁ గొప్పదా, ప్రవించె విరాగము దేహమెల్లెడన్.

జనకుఁడు దక్క లేదనుచుఁ జాలవిచారముతోడ నుండకు, నీ
తనయుము వానిఁ జేరి, దరహాస మెలర్పఁగ, నా వియోగమున్
మనమున నుంచుకోక గతి మాటలఁ దెల్పి యశోధరాంబకున్
తనయుని బుజ్జగింపుమని ధైర్యము నీయఁగదోయి చెన్నుఁడా!

జీవనసు ప్రభాతమును జేర్చు కీర్తి సుఖంబునందగాఁ
ద్రోవల జూచివచ్చెదను, తూర్యసుబోధము జేతు నప్పుడే
జీవుల కట్టి శాంతి నిఁక జేర్పవివేళల మిమ్ముఁ జూడ నే
నేవిధి వచ్చువాఁడ? శమియింపవె యంతటివేళ వచ్చినన్.

# తుమ్మెద

తూరుపు తెల్లవాఱఁగనె, తుట్టున బూలను ముద్దిడంగ, నె
న్నారికిఁ జెప్పకే జనెదు; పాపము నీసతి నిన్నుఁ గాచి వే
మారులు నేడ్చుచున్నది—అమాయకురాలిని నొక్కమారు ప్రే
మారఁగ కౌఁగిలించుము, సుమమ్ములు టక్కరులోయి తుమ్మెదా!

రంగులఁ దాల్చి, యందమున రాజిలుచుండు నచించుఁబూలతో
సంగమ మేమిగొప్ప! మనసార వరించి భజించు భార్యనే
క్రుంగఁగఁజేయకయ్య, యనుకూలుఁడవై సుఖియింపుమిక, నీ
యంగన కంటినీరు యమయాతనఁ గూర్చును నమ్ము తుమ్మెదా!

చాలు! వచింప సిగ్గు! నిముసానికి వేలసుమాలసానులన్
లీలగఁ గౌఁగిలించుటలు లెక్కకు మిక్కిలిగాఁగ నుండు, ని
న్నెల్ల వరించిరో తెలియ దింతటి రూపసి యొండు లేదు! ప్రే
మాలయధర్మకర్త నని హర్షమునందకుమోయి తుమ్మెదా!

'ఎంత రసాలమారి మగఁడే' యని లోకులు గాకులట్లుగా
వింతలఁ బెంచి చెప్పఁగని భీతిలియున్నది! మన్నఁజేసి నా
వంతయు నిన్నదిద్దినటు లబ్బురమా! వినలేదు తుమ్మెదా
యింతటి సద్గుణాల గని నెవ్వఁగఁజేయుట నీతిగాదురా!

భ్రమరము బాపనయ్యవలె బర్యటనంబొనరించు యోగ్యుఁడే
సుమ! యని మెల్లరాడఁగనె, సుంతయు జంకక మామగారు నీ
విమలచరిత్రయౌ సుతను బెండిలిఁ జేసిరి—దాని కర్థమా!
నిముసము ప్రేయసీ! యనవు, నెయ్యము నింపవు, మాటలాడవే!

ని పతి యోగ్యురాలు! నవనీత నెఱుంగని మాకశిక్ష—యే
దోసమె లేనిదాని తల ద్రుంచి విసర్జనఁ జేసినావు—నీ
మోసపుఁబోకిళ్ళల్ నిజము! ముష్కాలకంశకు మూలమార్గముల్
దోసిలియొగ్గి భార్యకును ముచ్చపుఁబూలకు సామ్యమేదిరా!

భానుని ముక్కుభార్యయగు పద్మినితో నలరా విలాసముల్
యూ నవమంత్రపుంబనుల కెంతటిముప్పలు కాదు! గాని, నీ
మానిని పద్మశాలగని మంగళసూత్ర మహత్త్వమొక్కటే
కానల నున్నయప్పటికిఁ గామమమున్నది రామరక్షగా!

పూలకు లోటు లేదు—పరిపూర్ణ సుఖంబులు సౌరసౌఖ్యసం
దాలకు నాలయంబులు, వితాను నెఱుంగను, పారివృక్షముల్
వేల గడించువార లవినేకిది! నీ కటు పాఁగవయ్యె—నీ
యాలికిఁ బొట్టబూమనటు లన్నము బెట్టఁగలేవు తుమ్మెదా!

రాతిరివేళ నింత యనురాగము నింపిన బాలకాంత లే
మూతిబిగించి, మచ్చునకు మోమును జూపనినాడు, తుమ్మెదా
నాతినిఁ జేర వచ్చదవె—నమ్మకు మిట్టివి పూలప్రేముకుల్
గోతినిఁ గూల్చు గాపురము గొంపకుఁ జేర్చును ముగ్ధమాటలన్.

# త్యాగరాజు

పుట్టినాఁడవు మాదు పూర్వపుణ్యవశాన
తెలుగుబిడ్డవనెడి కులుకు సిడఁగ
తెచ్చినాఁడవు కీర్తి దీనురాలైనట్టి
ఆంధ్రమాతకు దరహాస మెసఁగ
పాడినాఁడవు నీవు బ్రతికి నన్నాళ్ళును
భవ్యమౌ శ్రీరామ ప్రభునిగాథ
కొట్టినాఁడవు ఢంక గొప్పవిజ్ఞానివై
అఱవలు నీకు జోహారు లిడఁగ

సరస సంగీత సాహిత్య చక్రవర్తి
ఆంధ్రజనయిత్రి ముద్దాడు ననుఁగుబిడ్డ
భక్తశేఖర నీ కిదే వందనంబు
ఆర్యసన్నుతతేజ! శ్రీ త్యాగరాజ!

తెలుఁగు విశాలదేశమునఁ దీయనిపాటలశోభతోడ, నా
యలఘుల సత్కవీశ్వరుల యాసుకవిత్వ సుధాస్రవంతితో
నలరును త్యాగరాజునకు నర్చన లెప్పుడు నాంధ్రులెల్ల మా
తొలిభవపుణ్య మీతఁడని దోసిలియొగ్గుదు రెల్లకాలమున్

తెలుఁగుకుమారులందఱకుఁ దేజముగూర్చిన దొడ్డసామి యీ
యలఘునకు త్యాగరాజనుచు హర్షముఁ జెందినదాంధ్రమాత! ఆ
కులుకైన మన్ను మిన్నులనుగూడ గణింపదు, తాను దాసియై
కలఁగక సంగతిన్ గసరు కన్నకుమారుని ముద్దులాటతో.

# టక్కరి

ఓ యవివేకిసాలమ! మహోన్నతి నందితినంచుఁ గన్నులన్
మూయకు, మొన్ననే గనఁగ మోడువిధాన విలాపమందితే
హేయము నీదు దుస్థితిని నేమరితిన్ మధుమాస వేళలన్
కోయిల టక్కులాడి దనుకోఁగదె! వాదన లేల సాలమా!

మధురమృదుస్వనంబులను మంజులగీతిక లెన్నొ బాడుచున్
పథికుల నెమ్మనమ్ములకుఁ బాయని సమ్ముదమీయు కోయిలన్
ప్రథితయటంచు నెంచెదవు స్వార్థపరత్వము దానిదేసుమా!
వ్యథల మునుంగునాఁడు కనువాఁడొకఁడైనను లేడు సాలమా!

మొండగుఁ బండుటాకులను మెల్లఁగఁ బుట్టెడి లేఁజిగుళ్ళకై
దండను జేరి గానమును దాంభికమంత్రము జేయు గాని, నీ
యండఁ గలాటి శోభిల సమంచితరీతి వచించునొక్క! ఆ
తిండి వసంతకాలమున ద్రేపులరాఁగ లభించుదన్ననే
కొండలుమారు మ్రోగునటు కోయని కోయలగూయునెప్పుడున్

కాలముచెల్లి ఆకులును గాంతివిహీనతనంది రాల గా
నేలకొ చెంత జేర నది యేటి ప్రవర్తన, కోకిలాంగనన్
చాల సుశీలయంచు మది నమ్మకమందితి నోయిసాలమా
చెలువు! నమ్మెదందరిని ప్రేమభావాన్వితులంచు నెమ్మదిన్.

చూచిన చిన్నపిట్ట! కడు చోద్యపువర్తన మేక నేర్చెనో
చూచెదగాక! యంచనెదు చూపులకందని మాయకోయలన్
చూచుట కల్ల, ధర్మమిల శూన్యమటన్నది నీ వెఱుంగవా
శోచన మేల? వయ్యోయొ! వసుంధర మాయలకూటసాలమా!

# ఆంధ్రి

రత్నరాసులవంటి వీరాళిఁ బెంచి
మురిసి ముద్దాడినట్టి సంపూర్ణ చరిత !
వెంత విఖ్యాతివడసిన నేమిఫలము
దీనతను బొందినావమ్మ తెలుఁగుతల్లి !

గతచరిత్రల దలపోసి వెతనుగాంచి
నిలువు నీరయిపోవుట నీకుఁ దగదు
తాల్మి గనవమ్మ ధైర్యానఁ దనరవమ్మ
ఆంధ్రవీరుల నిర్జీవు లనకుమమ్మ !

తొంటి సౌభాగ్యమునుగాంచి, కంటినీరు
కాల్వలై పార దీనతన్ గలతగనుట
వీరమాతకు దగునఁటే వెఱ్ఱితల్లి
శూరరక్తంబు లప్పుడె చల్లారలేదు !

పందలనుగూడ వీరులై వరలుకీర్తి
కైతలను జాటి, విజయసంగ్రామములకుఁ
బంపఁజాలెడి కవులు నీ బసిడిగడ్డ
బెలుగుచున్నారు, వారి దీవించవమ్మ!

కష్టసుఖములు నీ కలికాలమందు
వెలుఁగు నీడలనంటి వో తెలుఁగుతల్లి!
కూలిపోయిన గోడలే కోటలగును
తెలుఁగుదేశము వీరుల నిలయమమ్మ!

# సంవేధము

భగ్నమైపోయినట్టి దీ బ్రతుకుబాట
మరల రహదారి యగుటకుఁ దెఱవుగలదు!
అదియె ఆశావిహారణా స్మశానదారి
అపుఁడె నూత్నవిలాసమ్మునందు మనికి

జీవితాకాశమంతయుఁ జీఁకటులకు
నిలయమానాఁడు మొలఁగెసి వెలుఁగుజిలుఁగు
నవ్యజీవనజ్యోతితో నర్తనంబు
సలుప దోహద మిడజాలు సత్పథంబు!

కోరికలులేని నట్టి యెడారి బ్రతుకు
కష్టతెంపఱ లను సుడిగాలివలన
దప్పిగను వేళ నొసఁగును దాహశాంతి
సమత నిమిడించుకొన్న—ఆశాసరస్సు.

చీకుచింతలదాడిలో శిథిలమైన
ఈ శరీరమునకు వన్నెనిడ శిల్పి
చేతుల నిక మరామత్తు శేయుశక్తి
విశ్వామం దిది లేని జీవితము లేదు.

# నాఁడు

పలనాటిశూరత కలవరింపంగ
కాకతీయులకీర్తి కంపింపఁజేయ
హంపిలో ఘంకాల యలజడుల్ రేఁగ
చూచి యానందించ నోచుకోలేదు !

కొండవీటిని రెడ్లయంశ యుండంగ
వేఁగిరాజులకీర్తి వెలుఁగుచుండంగ
అమరావతీపురం బభినుతిన్ బొంద
చూచి యానందించ నోచుకోలేదు !

పసుపుతో మానినుల్ పౌరుషంబీయ
వీర్యాలు శౌర్యాలు వెలుఁగొందుచుండ
జాతిప్రశస్తియే జ్యోతిగానుండ
చూచి యానందించ నోచుకోలేదు !

కృష్ణరాయలకొల్వు కీర్తినార్జింప
రాజరాజచ్చోట రాజిల్లుచుండ
విజయభేరీ మ్రోత వినిపించు వేళ
చూచి యానందించ నోచుకోలేదు.

కవులకు భూపతులు ల్లాన్లలీయంగ
ఆంధ్ర భారతి ఖ్యాతి నలరారుచుండ
మా నగారా మ్రోత మార్మ్రోగు వేళ
చూచి యానందింప నోచుకోలేదు.

# పిలుపు

డస్సిపోతిమి రోహిణీధాకలోడ
మేఘుఁడా! యింక రావోయి! మింటిమీఁద
పక్షు లల్లాడకున్నాయి! పథికులెల్ల
వగచుచున్నారు నేసంగిబాధతోడ!

మనుజులు మండుటెండలఁ గుమారిలిపోయిరి, యిట్టిగాడ్పు నిం
కను భరియింపఁగా వశముగాదని లోకులె యార్తిఁజెందఁగాఁ
గనుపడవేమి! వర్షముల గానుకగా నొసఁగేటి మేఘుఁడా
ఘనుఁడవఁటన్న ఖ్యాతి కలకాలము నీకె చలామణీయగున్.

పచ్చనిమొక్క కొక్కటి ప్రపంచమునన్ గనరానిరీతిగా
వెచ్చనిగాడ్పులన్ విసరి వేసఁగి; మేతకు నేగలేకయే
చచ్చినయట్లు గూలుచు విచారమునందెడి పక్షిదంపతుల్
వచ్చెడి మేఘుఁడే మనకు బాంధవుఁ డౌనని రోయినీరదా!

హిందువులన్న శాస్త్రయిన హింసకు నోపనివారటంచు మీ
రందరు విన్నదే గద! ఇలాతలమందలి యెన్ని జీవులో
వందలు—వేలు! రోహిణికిఁ బ్రాణములన్ బలివెట్టిరయ్యయో!
ఇందర సృష్టి జేసిన దిఁ కేమని దెల్పుదు నోయినీరదా!

మెఱుపుకన్యల కౌగిళ్ళ ముఱియునాఁడు
నింగిపై నిల్చి నీవల తొంగిచూడ
నెట్టివ్యవసాయదారుండు వెతల మఱచి
చెప్పుచున్నాడు నీకున్న గొప్పతనము.

# ఆంధ్ర కవితాకుమారి

పలనాటివీరుల పసిఁడిపందిళ్లలో
    దరహాస ములుకంగ నరలినావు
కాకతి ప్రభువుల కన్నకుమారివై
    సద్యశోవిభవాన సాఁగినావు
వేఁగిరాజులఠీవి విశ్వాస మార్గ్రిగ
    నగుమోము వికసింప నడచినావు
కొండవీటిని రెడ్లయండ సంపాదించి
    తులలేనికీర్తితోఁ గులికినావు

గొప్పగా కృష్ణరాయల కొలువునందు
శోభ నందితి, బొందితి సూరివినతి,
ఖ్యాతి గడియించితివి, తెల్గుజాతి కలను
ఆంధ్రకవితాకుమారి జోహారులస్తు!

అనుభూతి

నన్నయ్యగారెట్టమ్ము నతుల గైకొనునాఁడు
ముసిముసినవ్వుతో మురిసినావు
పింగళిసూరన్న విఖ్యాతరచనల
నానందరాశివై యలరినావు
భీమన్నవాక్సిద్ధి భీతిగొల్పెడివేళ
సన్నుతి జతగూడ సాఁగినావు
ఘనుఁడైన త్యాగయ్య గానస్రవంతిలో
తనివితీరనిరీతి మునిఁగినావు

తిక్కనార్యుని కైతలోఁ దీపితనము
నా కృతిమ్మనకావ్యాన ముద్దుపలుకు
గాంచి గర్వించునాంధ్రులఁ గన్నతల్లి
ఆంధ్రకవితాకుమారి జోహారులమ్మ!

# గృహలక్ష్మి

తనయా! నీ విప్పుఁ డత్తింట వినతులంది
ముద్దుభర్తకు మదిలోన ముదము నింపి
తోడివాఱల కాదర్శ తోయజాక్షి
వనఁగ మనపేరు నిల్పవే యనుఁగుబిడ్డ!

చెఱువునుండైన, దగ్గఱి చెలమనుండి
చిన్నగిన్నెడు నీళ్లైన చేతులార
తెమ్మటంచును చెప్పలేనప్పు నీవు
మోటుల మెలఁగెదో! యత్తింట నిమిసేతో!

క్రొత్తకోడల వగుటచే గోర్కెలూర
పనులఁజేయఁగనీ రమ్మ—వారి నమ్మి
మొదల పనిచేయకున్నచో మొండియనుచు
వాడ వాడల వింతల వాగుచుండ్రు!

పట్టభద్రుఁడు నీ భర్త ప్రథితమూర్తి!
కాని, సంపాదనన్ సలుపు ఘనుఁడు కాడు
నాకు నది తెమ్ము—యిది తెమ్ము—నావిధమ్ము
సహజగృహలక్ష్మి కింతేని సాగదమ్మ!

జాతి కాధారమగును స్త్రీజాతి యనుచు
వినయ విజ్ఞానసంపద వెలయుచుండ
ఖ్యాతి నార్జించుకోవమ్మ కన్నతల్లి!
త్యాగమే జీవితంబున భోగమనుచు!

శాంతయన్నంత గయ్యాళిగంప యనెడి
మూఢవాదాల నన్నిటి మూలద్రోసి
విశ్వమానవకళ్యాణ విధము నెఱిఁగి
నడపుకొనవమ్మ సంసారనౌక నింక.

వినుచునున్నావు వార్తల వింతవిధము
నాలుబిడ్డలఁ బోషింప వీలులేక
నాత్మహత్యకు గురియైరి యధమమతులు
గాన, మంగళసూత్రమున్ గాచుకొమ్ము.

# ప్రతీతి

దీపము లేని దా శిథిలదేవళమందు బడాయికోసమా
కాపురముండినావు ! కలకాలము నిన్ను దివాంధమా యనన్
గోపము లేకనుండెదవు, గూటిని నీ కెటు దోఁచునో గదా
యే పనిపాటు లేక నిటు లేటికి వాదుల నూన ఘూకమా !

కాటుకచీకటుల్ దిశల గ్రమ్మెడివేళ సమాధిశయ్యలన్
దోటలుగా గణించి పరితోషమునంది చరించుచుందువా ?
పాటుపడంగలేవె భయభక్తులతో గుత నెండవేళ, నీ
బోటి యమాయకుల్ జగతి బుట్టుట వేఱొకవింతయే సుమా !

ఇంత వైరాగ్యమూనఁగా హేతువేమి ?
మూగనోమును బూనితా మోముఁజూప
నీకుగల వంత జెప్పు—నీ స్నేహితుండ
ప్రజకు నీకును గల్గిన వైర మేది ?

మనుజులు పల్లు పల్లులకు మానమువీడి 'భళాభళీ' యనన్
ఘనత లభించె జిల్లులకు; కమ్మనిమాటలబాటగాని, నీ
మనము నెఱుంగ రా రెవరు; మానవులెల్లరు గుడ్లగూబరా
యనుచు నాసించు దుర్గతికి నాహుతియైన యభాగ్యరాశివా!

చాలు నికనైన నీవు మజ్ఞానపథము
లోక మేదారి నడచునో, రాక చూచి
నిన్ను నీవేసుమా దిద్దనేర్చుకొమ్ము
లేనిచో నీకు సుఖ మింక లేదు లేదు.

# యుద్ధభూతము

కత్తినిఁ బూని పెద్ద మొనగానివిధాన జయాభిలాషియై
నెత్తుటికాల్వలం బడి సునిశ్చితబుద్ధిని శోకు ధీమనిన్
గుత్తుక ద్రెంచివైచి భువి గూలఁగఁ జేసెడు వేమొక గ్రమో!
జిత్తులమారి దయ్యము! అజేయుల ద్రుంగగడి యుద్ధభూతమా!

స్వాతంత్ర్యధనము జేఁబట్టిన టక్కరి
ఆయుధసామగ్రి కాలయంబు
దయలేని మృత్యువు తాండవింపఁగ నండ
శవసమూహము నింపు సాధనంబు
వీరుల భక్షింప వెడలు మహాకాళి
సుఖము మాయము జేయు చుప్పనాతి
అష్టకష్టాలకు నాహ్వానమిడు శక్తి
పోటీలకంతకుఁ బుట్టినిల్లు

రుధిరవాహినులఁ బడి యీఁతలాడి
మాంసభక్షణ జేయుచు మసలు శక్తి
కోటిచూపుల మిఱుమిట్లు గొల్పునటుల
యుద్ధభూతము విహరించుచున్న దిపుడు!

అదుపు గిడ లేకుండ నల్లాడు దీనుల
నగ్గిపాలుగఁ జేయు నాదిశక్తి
పూర్ణగర్భవతులఁ బొట్టలఁ జీల్చిన
కఠినాత్మమైన రాకాసికొలువి
స్వేచ్ఛను హరియించి తుచ్ఛమౌ బానిస
వృత్తి జూపించు పాపిష్టురాలు
జాలిని మాలి యిల్లాలి సూత్రాలను
నట్టేట గల్పిన సంగనాచి

అంతు లేనట్టి ఆశతో నాహవమున
దిరుగుచున్నది ప్రజలు భీతిల్లు వేళ
కడుపు కక్కుర్తికై యిటు కరుణ లేక
ప్రజల మాపిన తన కెంత భాగ్యమబ్బు !

ఈ యట్టహాసాన నెట్టి సర్వవిరాజు
గంటమ్ము చిక్కెనో మంటలందు
ఈ యహంకృతితోడ నెట్టి రాజ్యశ్రీలు
మటుమాయమయ్యెనో మట్టి గలిసి

ఈ తాండవంబున నెట్టి పుణ్యస్త్రీలు
వైధవ్యమందిరో వగలు మిగుల
ఈ విలాసంబున నెట్టి నగరమ్ములు
కాటివాడలయ్యెనో ? కఱువు వరల

తల్లిదండ్రులు లేరను పిల్లగోల
దిక్కు మొక్కును గనలేని దీనులిడఁగ
నిట్టి యాక్రందనాల నేమియును గనవా !
కొండలున్నవిసుమ్ము నీ గుండెలోన

# కోకిల

కమ్మనికంపు మెల్లి కడగండ్ల హుటాహుటి దిబ్బజేసి యా
కొమ్మలమీద నిల్చి యదిగో మనకోకిల పాడుచున్నదే!
సమ్మదరాశియై మనకు శ్రావ్యముగా వినిపించుచుండె, రా
గమ్ము సుధాస్రవంతియగు, గానము తేనెలసోనలే సుమా!

సంతతమున్ విలాసగతి సాలముపై వసియించి కీవిగా
నింతటి గానకౌశలము నేగతి యార్జనజేసితో గదా
వంతము లేక బొట్టుసరి పల్కునన్నన వచింపకుండ న
శ్రాంతము నిట్లు పాడుటకు సత్తువ నెక్కడిదమ్మ కోకిలా!

కవి రచియించు గేయముల గానము జేయును పాటకాడు, నీ
ప్రవిమలరాగమాలికలపక్కి మరొక్క విధాన దోచెడిన్
వివరముగా వచింపఁగదె విస్తృతినందిన నీదు పాటలన్
యెవఁడు రచించినాఁడు? సరి యే దిఁక నీకు జగాన గోకిలా!

జగతి వసంతభూపతికి స్వాగతగీతము పాడమన్నదా?
చిగురులు జీర్ణమౌట కిటు జేయఁగ వైద్యమునేర్చినావె! నీ
నగవుముఖాన నెల్లపుడు నర్తనజేయఁగఁ బాడుకొందువా
జగమున గానకౌశలము సర్వము నీ దగు సొంతసొమ్ము లే!

చల్లనిచెట్టునీడకడ సమ్ముదమందెడి బాటసారికిన్
బల్లటమే యొసంగనటు బాటలఁబాడెద వేకధాటిగా
బిల్లలు నీవు బాటలకు ప్రతినిగాంచి కుహూ యనంగ నీ
సల్లలితంబు గానకళ సాధనఁజేసిన ధన్యజీవివా ?

కవికుమారుని బంగరుగంటమందు
రాలినట్టివి రతనాలసరాలఁజేసి
మన వసంతుని మెడయందు ననచుగొలుక
నిలిచియున్నావు ననురెమ్మసిగలందు !

బెట్టుసరి సల్పు, బాడంగ రట్టు కెంచు
నదియె గాయకు సలవాటు ! అటులగాక
సహజగాయని వీ వౌట సాహసించి
పాడమంటిని గోకిలా పాడవమ్మ !

తూల్లుపడినట్టి గుండెకు తోష మిడఁగ
గారడీవిద్య పాటలోఁ గలదుసుమ్ము !
మధురతరగీతముల నెన్నొ మదికి నింపి
తెలుగుకోకిల వను ఖ్యాతి దెచ్చుకొమ్ము !

తనదు ప్రియురాలి వలపులో తనివిదీర
ప్రమద మంకని నిర్భాగ్యువద్ద జేరి
ప్రణయసారస్య మెఱిగించు బాట బాసి
ఎన్నికొంపల నిలబెట్టితీ జగాన!

ఆకసవీధివెంట దరహాసముతో శశి బోవువేళ, చీ
కాకుల కెల్ల 'స్వస్తి' యిడి గానము జేసెదు, ప్రేమలీల నే
రో కలహమ్మునందిన వధూవరుపాలిటి రాయబారివై
యేకము జేయుచుందువట! యీ రసికత్వము నేడ నేర్చితే!

# వీరమాత

పరితాపవహ్నియే భగ్గునఁ జల్లారె
ప్రేమాతిశయనీతి బెద్దదయ్యె
కాఠిన్యచిత్తంబు గంభీరతన్ వీడ
కారుణ్యరస మది మీరిపోయె
శూరత నాతని చోద్యంబుగా వీడ
జాలియే వానితో మేలమాడె
కార్యదీక్షయు వాని ఖడ్గమున్ విదలించె
నభిమాన మాతని నాశ్రయించె

నిండుగుండెను వింతగా నీరుగారె
నేది చేయఁగనోపక హీనగతిని
ప్రేమపాశాన బద్ధుఁడై వెడలినాఁడు
చంద్రగుప్తుకు తన తల్లిపరస కపుడు!

కలన జయంబుగాంచు తన కన్నకుమారుఁ డఁటన్న కీర్తితో
చెలఁగెను వీరమాత! మరి, చిన్నకుమారుని రాక గాంచి లోఁ
గలఁచు వికారవృత్తి త్రుటికాలములో గ్రహియించి వాని కిం
పలరగ శౌర్యమీయునటు పల్కె శుభోదయ సుప్రబోధమున్

శూరశిరోమణీ! యని వసుంధర నీ జయ మారయుంగ! నా
రార! యిదేటి వర్తన? మురాసతిగర్భమునన్ జనియించి, గం
భీరత గంగపాలవఁగ వేగెదవా యపకీర్తితోడ? వే
మారులు పంద నీ వనఁగ మానము గోల్పడిపోదువా సుతా!

పరులను నాజిలోఁ దునుమువానికిఁ జెల్లును వీరుఁడన్న, కా
వరమున నింద జేయునెడ బాంధవులంచు సహింపవైతివే!
అరయఁగ లేవు, ప్రేమ కిట నాశ్రయమిచ్చెదవా! యిదేమిరా!
అరమర మాని శూరతవిహారము సల్పుము యుద్ధభూమిలో!

తలపవె నంద దుష్కృతవిధానము నేమరినావె? నాడు ను
ల్లలమని కాగినట్టి రుధిరంబది వింతగఁ జల్లనయ్యెనా?
విలయము వచ్చుగాక, రణవీరున కిద్ది హితంబె! భారతీ
యుల కపకీర్తిసుమ్ము సదనోన్ముఖవర్తన చంద్రగుప్తుఁడా!

క్షాత్రిస్పందన లేనకిమ్మనకనీ సందేశ మాలింపవా
చేతుల్మోడ్చెదవా విరోధి కిది నీ సిద్ధాంతమా బేలవా?
ఖ్యాతి న్మాల్పెసి భారతీయుఁడవుగావా? ధైర్యమింతేన! సం
పూర్ణాశాతటభాగ్యశేషయశమున్ బొందంగ లేవె మ్మిఁకన్.

భాగ్యసంధాత్రి నా భరతమాతయటంచు
గాంచితి వెంతగా గర్వసరణి
స్వాతంత్ర్యమందుకే జాతిధర్మంబంచు
కట్టితివానాడు కంకణంబు
నా దేశవీరులు నతులగొన్నారంచు
ప్రతిభజూపితివయ్య బాహుబలము
చిటికెలో విజయమ్ము జేకూర్చునే యని
ప్రతిమాలి తుడిచితి బాష్పధార

కన్నతండ్రీ! యిః కేడిరా క్షత్రియులకు
పట్టుపగ్గాలు లేని బాహుబలము
మాయమైపోయెనా? మఱుమాట జెపవె
దిక్కులను జూచెదే జగదేకవీర!

---

(ఇది — వీరమాత మురళీన కుమారుడు చంద్రగుప్తునకు రణోత్సాహం కల్పించడానికి చేసిన ప్రబోధం)

# నేఁడు

గ్రామదేవతకాలికి గజ్జకట్టి
వట్టిపేదలనెత్తుటి బొట్టుపెట్టి
ఆర్తనాదము శ్రుతిగాఁగ నాడెదీవు
యుద్ధభూతమ! చాలు నీ యుత్సుకమ్ము!

మలమల మాడిపోయెడి యమాయకలోకపురీతి చూడవా?
కలతలఁ గాన్క—గా నిడుటకా వెతకందను వేయు వయ్యారమా!
తలపవె కష్టకాలమును—తల్లిని బిడ్డను వేరుసేతువా?
కలదొకొ జాలిగుండె! నరిగా జరియింపవె! శాంతినీయవే!

పొగచుట్ట దొఱకక వగనందుచున్నాఁడు
తెనుఁగుకర్షకుండు దీనగతిని
'పాన్ సుపారి'కి వక్క—లే చిక్కక
ఔత్తరాహుఁడు నేఁడు తత్తరిల్లె
'సాంబరు ఇడ్లీ'కి చాలమారంబైన
అయ్యరుబాబు హుషారుతగ్గ
తేటి కొటలతో నా సజీవాయుఁడే
అష్టకష్టాలకు నాహుతయ్యె

ప్రజల యలవాట్లలోఁ గల పాడుతనము
బయటబెట్టితి వీనాఁడు బాగుబాగు
మెచ్చవలె నిన్ను—కాని, నా కిచ్చ లేదు
శాంతినీయవు—తుదకు విశ్రాంతినిడవు !

# శ్రావణము

వచ్చెను శ్రావణంబు! మన భామినులెల్లరు ఠీవిమీరఁగా
హెచ్చగు మోదమందుచును నీప్సితముల్ ఫలియించురీతిగా
నిచ్చకు వచ్చినట్లు జరియింతురు వీధులఁ బేరఁటాండ్రుగా
ముచ్చటఁజేసె శ్రావణపు మంగళవారము తెల్గుకాంతలన్,

చంకను జారు పిల్లతును, జాలఁగఁ గూర్చిన వాయనమ్ము, నే
వంకనుచూడ రమ్యముగ భామినులే యెదురౌచునుందు రే
జంకును గొంకులేక, తమసాటి సఖీమణులెల్ల గూడఁగా
నింక విరామమున్ గానక నేగుచునుందురు వీథి వీథికిన్.

పచ్చని తోరణపంక్తులు
వచ్చెడి స్త్రీజాతికంత స్వాగతమిడఁగా
నెచ్చట విన్నను బాటలు
ముచ్చటగా బోవుచున్న ముగుదలమాటల్!

మెల్లఁగ నీరసమ్మునను, మిక్కిలిగాఁ గృశించు భర్తతో
చల్లని వీక్షణంబుల ప్రశాంతముగా తమ యాత్ర దెల్పుచున్
బిల్లల బుజ్జగించెదరు ప్రేమవిహారు లాయమారిబాపులో
తల్లులు బిడ్డలన్ మఱచు ధర్మము నేర్పెను శ్రావణాంగికన్.

ఘనతసాంక్షితమనురీతి శనగలెన్నొ
కమ్మగా వేచి, కులుకుల జిమ్మునట్లు
పెట్టునంతనే-సతులన ప్రేమగలుఁగు
శ్రావణీ! శుభధాత్రి-చాలు! చాలు!

మొన్నటి పెండ్లికూతులకు ముస్తాలకుప్పలు సంతసంబుతో
సెన్నఁడు నత్తవారు తమ కిత్తురొ 'శ్రావణపట్టి' యంచు గన్
సన్నల సిగ్గుదొంతరలు సాఁగుచునుండ నిరీక్షసేయఁగా
వన్నెలకానుకల్ మునుపువానలఁ దెచ్చెద వెంతదానవే.

మంగళవారమందున నమాయకురాలు విశేషభక్తితో
రంగని ముద్దుగుమ్మను పరాకను వీఁశి భజించుచుండు, నే
యంగన చేతిచల్వ తన యక్షతల న్నిడునో యటంచు నే
వంగుచు వాయనంబు లిడు వర్ధిలు నాస లుయాలలూపఁగన్.

# ఆంధ్రుఁడు

కృష్ణరాయలవంటి కీర్తిమూర్తులకెల్ల
గోరుముద్దల బెట్టు సారచరిత
ఖడ్గతిక్కనవంటి ఘనతరశూరుల
తన చనుబాలతోఁ బెనుచు తల్లి
త్యాగరాజయ్యకు రాగమాలికలతో
జోలపాటలఁ బాడు సుగుణవల్లి
భక్తపోతనవంటి పండితకవులను
మురిసి ముద్దాడిన ముద్దరాలు

విశ్వసన్నుత విజ్ఞాన విభవచరిత
అమితసద్గుణసంపూత యాంధ్రమాత
'బాబు!' యని నిన్ను బిల్చెడి భాగ్యమిచ్చె
గర్వపడవోయి, నీదు భాగ్యంబు జూచి!

ఆంధ్రజాతీయతకు నింత ఖ్యాతిగూర్చు
తలపవేమది—చిత్రమో తెలుఁగుబిడ్డ!
నిలకడకు దూరమగురీతి మెలఁగెదేమి
చావలేదోయి ఆంధ్రవిజ్ఞానజ్యోతి!

జాతీయగీతాల శ్రవణకౌశలముగా
జోలపాటల నోట నాలపించి
వీరాధివీరుల విజయగాథల నెన్నొ
మాధురీగరిమతో మదికి నింపి
శౌర్యరసంబును చనుబాలలోఁ బోసి
ముద్దుగాఁ బెంచుచుఁ బెద్ద జేసి
చిన్నకత్తిని దెచ్చి చేతి కందీయుచు
వీరుఁడా రక్షించు వినుతి జేసి

ఆంధ్రమాతలు విఖ్యాతి నందినారు
తెలుఁగుసీమయె యోధుల నిలయమయ్యె!
కనకవర్షము కురియు నా కాలమందె
ప్రభవమందిన యాంధ్రుఁడే భాగ్యశాలి!

రాజరాజనరేంద్రు తేజమున్ జ్వలింప
నన్నయ్య కలము గైకొన్ననాఁడు
మనుమసిద్ధినిఁ గాంచి మహనీయరచనల
తిక్కన్న వేడ్క నందీయునాఁడు
సర్వజ్ఞసింహుండు గర్వమ్ముతో తన
శ్రీనాథ ప్రౌఢినిఁ జెప్పునాఁడు
రాయలు మోదాన రారమ్మటంచును
పెద్దన్నకవివరున్ బిలుచునాఁడు

తెలుఁగు కవితాకుమారికి కులుకులొలికె
ఆంధ్రి యానాఁడు వినెను కల్యాణగీతి
మొట్టి స్వర్గశకమది మట్టిగలిసె
కాచియున్నదిగద శనిగ్రహము మనల

పంటలకెల్ల తల్లి పలుబాములనందెను, చిత్తశాంతియే
మంటలఁ గూలె నింక నవమానమె యార్జనమాయె స్వేచ్ఛయే
కంటకమయ్యె మాతృహితకార్యములయ్యయొ మాయమయ్యెనీ
వంటి సుధీకులన్ గనిన భామిని ఆంధ్రమె దాసియయ్యెరా!

కలుములతల్లియౌ తెలుఁగుగడ్డకు దాస్యవిమోచనంబనన్
గలుఁగదు, తెల్గువీరులను గర్భదరిద్రము వీడిపోదిఁ కే
యలజలమైన నా తమిళు లాంధ్రులసొత్తును పీక్కైరెరి! నీ
విల సుఖియించు బాటలకుఁ బేర్కొన వేమది ఆంధ్రసోదరా?

త్యాగ భోగాదులకు ఖ్యాతినందికొన్న
తెలుఁగుజాతికి రాష్ట్రమే తేలలేదు!
తమిళవీరుల దాడికి తలల నొగ్గి
బ్రతుకుచున్నాళ్లు—సోదరా! పలుకవోయి!

# సుషమ

పసిమీకంకణానిర్వాణ ప్రభ వెలుంగ
నవ్యనర్తకి యన్నట్లు నాట్యమాడు
మనసు మల్లించనేర్చిన మాయలాఁడి
సహజసౌఁదర్యసాధనచాన యొకతె!

వత్సరానికి నొకమారు వచ్చు నామె;
అంకచందాలగనినంచు నాత్మ దలచు
'టింగు రంగా!' యటంచును నింగి నిలుచు
ఎందుకోగాని—యాపిల్ల కింతగొప్ప!

వద్దు వద్దనగానె, నావద్ద జేరు
రావె! రా వేలు? యని యన్న రాన రాదు!
సరసమెఱుఁగని దిటువంటి పానితోడ
మాటలాడుట నా తప్పు—మాట లేల!

గగనవీధీవిలాసిని సొగసుదనము
గాంచి మురిపించుదామన్న, గడియ నిలచి
రూపు జూపదు తనగొప్ప లోటువడునె
మింటి నున్నందుకా? యింత మిడిసిపాటు!

మాటలాడదు సింగారి! మచ్చికైన!
పోని—బలవంతమున బిల్వ, మాటి విడచి
నెలలు నడుమునుండాడి పంపించుగొలుకు
ఎవరి యేల్బడి దీనికి నిచ్చగించు!

తాను మబ్బులగదికి నొయ్యారిసాని
మాటి ముసుగుల విడుచుచో ముగుద న్రతము
హాసదరహాసలీలతో నాకసమున
వన్నె నింపును సౌందర్య ప్రతిమ యనగ

# ఆంధ్రభారతి

కవులను గాంచి రండనుచుఁ గమ్మనిమాటల నాదరించి, యా
కవనమునందు సొంపు గని కానుక లిచ్చుచు సత్కరింప ము
న్నవిరళభోగభాగ్యమహిమాన్వితవై తులతూగితమ్మ! ఆ
ప్రవిమలభూపతుల్ దొఱకుభాగ్యమె లేదిఁక నాంధ్రభారతీ!

కాకతీయులు నిన్ను గన్నాకుగాఁ జూడ
గారాబుబిడ్డవై గ్రాలినావు
రాజరాజనరేంద్రు రతనాలమేడలో
కలకలస్వనములఁ గులికినావు
ఆ రెడ్డిరాజుల యనురాగ మార్జించి
దశదిశలన్ గీర్తి దనరినావు
శ్రీకృష్ణరాయలు చేదోడుగానుండ
నిరుపమానపుఠీవి నింపినావు

మఱువలేమమ్మ నీదగు మహితయశము
తెనుఁగుజాతికి గూర్చితి ఘనత నెంతొ!
తెలుఁగువిజ్ఞానదీపిక వెలుఁగువఱకు
ఆంధ్రభారతి! మురుపుటూయలల నూఁగు!

గాఁడడిండిమభట్టు కంచుఢక్కను బట్టి
శ్రీనాథకవిరాజు చించునాఁడు
భీమన్న శాపాన పేదమై గంగ్రాజు
జోలెనుఁ జేపట్టి సోలునాఁడు
రస హాస్యధోరణిన్ దనియించు రామన్న
రాయలకొలువులో గ్రాలునాఁడు
భక్తుఁడౌ త్యాగయ్య భద్రాద్రి రాముని
పాటల రచియించి పాడునాఁడు

పసిఁడి చిరుగజ్జెమ్రోతలు పరుగులిడఁగ
సరససంగీతసాహిత్యసఖ్య మలర
తెలుఁగుదేశాన విఖ్యాతి యలరు వేళ
ఆంధ్రభారతి గడియించె నమితయశము!

శ్రీనాథకవిరాజు సీసపద్యాలలో
తూఁగుటుయ్యెలల నూఁగినావు
బమ్మెరాన్వయు భక్తిపథమునందునఁ బ్రీతి
నాట్యంబు సల్పుచు నడచినావు

ముక్కుతిమ్మనకవి ముద్దుపల్కులతోడ
సవిలాసఫణితిమై సాఁగినావు
అలసానిపెద్దన్న యల్లిక జేఁబట్టి
వింతగురీతితో వెలసినావు

ఆంధ్రవిజ్ఞానవిభవంబె యవనిలోన
గణనకెక్కిన వేళల గరువమలర;
ప్రముఖమందితి సుకవితాపథమునందు
తెనుఁగుగైతలు రతనాల తునకలనఁగ!

# మాళవ్యాజీ

ముసిముసినగవ్వుల తీవిని
హాసియించే భరతమాత కాపదయనఁగా
పసగల మాళవ్యాజీ
వసుధన్ విడనాడి దివికి పయనంబయ్యెన్.

సేవించినాఁడు, ఆశీర్వాదములనిడు
కన్నతల్లిని నిజకాంతులూర
భాషించినాఁడు ప్రభావంతమగునటు
హైందవధీధితి చిందులాడ
నడిపించినాఁడు ఘనతరముగా, విశ్వ
విద్యాలయంబును పేరుమ్రోయ
యాచించినాఁడు మహారాజగృహముల
భిక్షుక ప్రభువను వినతులెలయ

అతని వాగ్ధాటి గంగాప్రవాహమవుచు
పొగడు వేళల గరువంబు పొంద లేదు !
త్యాగమయజీవి ! భారతయోగి యితఁడు
మరణమందెను మాశాస్త్రిమాన్యుఁ డయ్యొ !

గర్భశోకంబు మఱువని కన్నతల్లి
మదనమోహనమాళవ్య మరణమునకు
వగచుచున్నది—నైరాశ్య ఫణితిగనుచు !
భరత జనయిత్రి యెంత నిర్భాగ్యురాలు !

# గౌతమి

గౌతమునిహింస జగతిని పాతఁబడఁగ
మూఁడుకన్నులదొరసిగనుండి దిగెను !
తెలుఁగుమాగాణిభాగ్యంబుఁ దెలుపుఁగొఱత
అవతరించెను గౌతమి ! యాంధ్రభూమి !

వయసుమీరిన దీనదిభాష వినిన
తెలుఁగువీరుల శూరత తెలియఁగలదు —
ఆప్రవాహములోనున్న దాంధ్రపటిమ !
పుట్టు బానిసజాతికి—బోధపడునె ?

నాశికనుఁబుట్టి—ఒయ్యారి నడకనడచి
ముద్దులొలికెడి యుపనదుల్గూఁడు వేళ
సాగరంబును మనసార సంగమించె !
దీఁకథవిన్న తెలియురా ! తెలుఁగుధాటి !

ఆంధ్ర భారత రచనకు నడుగులిడిన
నన్నయార్యునిఁ గనులారఁ గన్నదీమె
ప్రేమకవి శాపకథలెన్నొ! విన్నదప్పుడే
తెలుఁగుసంపద—యీమె కన్నులను కదలె!

ఏదియు రెండేసులకు నీమె పనుచుదనము
గనుచు నుప్పొంగునప్పు పుష్కరమునాఁడు
సాగరముఁజేర ప్రయాణంబు సలుపునాఁడు
ఆంధ్ర జాతికి పండువ న్మోన నప్పుఁడు!



## వేచియుండండి!

# త్వరలో రాబోవుచున్నది.

?

ఈ కవిగారిచే వ్రాయబడిన

అపూర్వమైన ఖండకావ్య సంపుటి

---

**Published by Kalahasti Thamma Rao & Sons,**
**E. G. 60 Printed at Sri Rajeswari Press,**
**Rajahmundry, E. G. 50 Copies 1000 D/ 4-1-1947**